

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 326 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 23, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# పోలీసు సేవల్లో.. ప్రాణత్యాగాలు !

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- అమరులైన పోలీసులు ఆదర్శ మూర్తులు
- త్యాగాలకు మారుపేరు పోలీసు అమరవీరులు
- పోలీస్ అమరవీరుల త్యాగాలు కొనసాగించబడుతున్నాయా
- పోలీస్ అమరుల త్యాగాలను ముమ్మాటికి గుర్తించి తీరాలి
- ప్రజా సేవ కోసం ప్రాణాలు ధారబోస్తున్న పోలీస్ అమరవీరులు
- అమరవీరుల త్యాగాలలో ప్రజారక్షణ కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది
- పని ఒత్తిడిని తట్టుకొని నిలబడటం పోలీస్ కే సాధ్యం
- ప్రజలను కాపాడడంలో 100 శాతం ఉనికిని చాటిన అమరవీరులు
- ప్రభుత్వాల ఒత్తిడి వల్ల అదుపుతప్పుతున్న పోలీసు వ్యవస్థ
- ఆశించిన ఫలితాలను రాబట్టడంలో పోలీసులే మేటి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజలను రక్షించడం కోసం ప్రాణాలను ధారబోసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను జ్ఞాపకం చేసుకోవడంలో ఎంతో నిజాయితీ ఎంతో గర్వం దాగి ఉందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. పోలీస్ శాఖ అన్ని వ్యవస్థల కన్నా ప్రత్యేకతను చాటుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జ్ఞాపకం చేశారు. అక్టోబర్ మాసం అనగానే ప్రతిష్టాత్మకమైన పోలీస్ అమరవీరుల వారోత్సవాలు గుర్తుకు వస్తాయని పోలీసు అమరవీరుల త్యాగాలను జ్ఞాపకం చేసుకుంటూ వారోత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలను అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎక్కడ చూసినా పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తుండడం వారోత్సవాల్లో ప్రత్యేకతను చాటుతుందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను కొనసాగించాల్సిన పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్ల మధ్య నలిగిపోతుందని మనోవేదన చెందారు. ప్రభుత్వాలు వాళ్ల వాళ్ల పనితనాలను, వాళ్ల వాళ్ల ప్రతిష్టను వాళ్ళ వాళ్ళ గొప్పతనాన్ని వాళ్ల వాళ్ల ప్రభుత్వ కార్యక్రమాలను బలోపేతం చేసుకునే క్రమంలో ఇతర పార్టీల నాయకులను సామాన్య ప్రజలను ముందస్తు అరెస్టుల పేరున ఎంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని గతంలో ఎప్పుడు ఇంతగా అణిచివేత లేదని ప్రస్తుతం పోలీసుల్లో విపరీతమైన అణిచివేతలు కొనసాగుతున్నాయని తెలిపారు. దీనికి ప్రధానంగా ప్రభుత్వాలే

- మిగతా 2లో..



## తిరుమలలో కుండపోత వర్షం

జలమయం అయిన మాడవీధులు కనువిందు చేస్తున్న జలపాతాలు

2



## రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

- ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

3



## పత్రికా కార్యాలయాలపై దాడులు దారుణం : అల్లం నారాయణ



హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతగా వార్తా పత్రికల కార్యాలయాలపై భౌతిక దాడులకు ప్రయత్నించడం, జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గ మైన చర్య అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా నమస్తే తెలంగాణ ఎడిషన్ కార్యాలయంపైకి అధికార పార్టీకి చెందిన వందలాది కార్యకర్తలు వెళ్లి దాడికి ప్రయత్నించారని, అడ్డుకున్న సిబ్బందిని దుర్భాషలాడారని, తాము దీన్ని తీవ్రంగా

(మిగతా 3వ పేజీలో..)


## అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

రోబోలతో పనిచేసేలా ప్లానింగ్

**వాషింగ్టన్ :** 2033నాటికి అమెజాన్ ఐదులక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేయనుంది. అంతర్గత పత్రాలు, సమీక్షించిన ఇంట ర్వ్యూలను ఉదహరిస్తూ జాతీయ మీడియా మంగళవారం ఈ అంశంపై ఒక నివేదికను ప్రచురించింది. 2027 నాటికి యాం త్రీకరణ 1,60,000 అదనపు ఉద్యోగాలను నివారించగలదని సంస్థ విశ్వసిస్తోందని పేర్కొంది. దీంతో అమెజాన్ ఉద్యోగుల నియామకాల వేగాన్ని తగ్గించనుందని నివేదిక తెలిపింది. అమెజాన్ రోబోటిక్స్ బృందం కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75శాతం యాంత్రీకరణను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ చర్య ఇప్పటి నుండి 2027 వరకు సంస్థ 12.6 బిలియన్ డాలర్లు (సుమారు 1105 కోట్లు ) ఆదా చేసేందుకు అనుమతిస్తుంది. వినియోగదారులకు అందించే ఒక్కో వస్తువుపై 30 సెంట్లు ఆదా చేయగలదని పేర్కొంది.

## రవాణాశాఖలో ఎఐ సాంకేతికత అమలు

3



- షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
- ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్



7

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పోలీస్ సేవల్లో ప్రాణత్యాగాలు

మొదటి పేజీ తరువాయి

కారణమని పోలీస్ పోస్టింగ్లలో నాయకులు వాళ్లకు అనుకూలమైన అధికారులకు పోస్టింగులు ఇప్పించుకునే క్రమంలో ప్రజారక్షణను మరిచిపోయి ప్రజాసేవను మర్చిపోయి కేవలం రాజకీయ ప్రతిభను రాజకీయ ప్రతిష్టను వ్యక్తిగత స్వలాభాలను పెంపొందించుకోవడం కోసం, అభివృద్ధి చేసుకోవడం కోసం మాత్రమే పోలీస్ అధికారులను వాళ్ల వల్ల పరిధిలోని స్థానాలకు తెప్పించి పెట్టుకుంటున్నారని దానివల్ల పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్య దృష్టిలో పలచనవుతుందని గుర్తుకు చేశారు.పోలీస్ శాఖలో ఎక్కువ అనుభవం కలిగిన అధికారులు కొంతమంది ప్రజాసేవలో కఠినాతి కఠినంగా ఉండడం వల్లనే ప్రజాస్వామ్యానికి ఈ మాత్రం రక్షణ కల్పించబడుతుందని అలాంటి అధికారులు లేకపోతే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా దిగజార్చబడేవని గుర్తు చేశారు.ఎటు చూసినా ఇబ్బందులను ఎదుర్కొనేది మాత్రం సామాన్య ప్రజలేనని అలాంటి వాళ్ళ రక్షణార్థం అమరులైన పోలీస్ అమరవీరులు వాళ్ళ త్యాగాలను కొనసాగించడం కోసం ప్రస్తుత పోలీసు వ్యవస్థ ఎంత మేరకు సఫలీకృతులు అవుతున్నారో ప్రజలు గుర్తించి కితాబు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.కొంతమంది పోలీస్ అధికారులైతే కేవలం ప్రజా ప్రతినిధులను ప్రభావితం చేయడం కోసం బలోపేతం చేయడం కోసం మాత్రమే పనిచేస్తున్నట్లుగా ప్రజలు క్షేత్రస్థాయిలో విమర్శిస్తున్నారని తెలిపారు.అమరులైన పోలీస్ కుటుంబాలను కాదుకోవడంలో అన్ని ప్రభుత్వాలు ముందుండాలని తెలిపారు.పోలీసు వ్యవస్థ అన్ని శాఖల కన్నా ప్రత్యేకమైనదని దానిని రాజ్యాంగబద్ధంగా వాడుకోగలిగితే ఏ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా ఉండదని తెలుపుతూ అలాగే ప్రజాసేవలకు కొదవ ఉండదని గుర్తు చేశారు.కుటుంబాలను త్యాగం చేసుకోవడంలో అమరులైన పోలీసుల కన్నా గొప్పవాళ్ళను చూడలేమన్నారు.స్థానచలనం పొందుతున్న ప్రతిసారి కుటుంబ సమేతంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన వాళ్లలో పోలీసులే ముందుంటారని తెలిపారు.ప్రభుత్వ భారం అంతా మోస్తున్న కొంతమంది పోలీస్ ఉన్నత అధికారులు పోలీసు వ్యవస్థ పట్ల పోలీస్ వృత్తిపట్ల ప్రజాసేవ పట్ల అపారమైన పరిజ్ఞానాన్ని అపారమైన అనుభవాన్ని అపారమైన నిజాయితీని కనపరుస్తూ ఉంటుండగా కిందిస్థాయి పోలీస్ వ్యవస్థ ఎక్కువ శాతం ప్రజా రక్షణ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని తెలిపారు.రాత్రింబగళ్లు కష్టపడి ఉద్యోగ ధర్మాన్ని కొనసాగిస్తూ అలసటలేకుండా విధులు నిర్వహించడంలో పోలీసుల గొప్పతనమే వేరని దానిలో ప్రధానంగా ట్రాఫిక్ పోలీసుల సేవలు ఎంతో అమూల్యమైనవని గుర్తు చేశారు.అంచనాలకు మించి ఫలితాలను రాబట్టడంలో పోలీసుల సేవలే ప్రధానమన్నారు.ప్రభుత్వాలు గొప్ప పేరు సంపాదించుకోవాలన్న ప్రభుత్వాలు వ్యతిరేకత పేరును సంపాదించుకోవాలన్న రెండిటి మధ్య వ్యత్యాసంలో ప్రధాన పాత్ర పోషించేది మాత్రం పోలీస్ వ్యవస్థేనని గుర్తుచేశారు.పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణ కోసం పాటుపడినట్లయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అలాకాకుండా ప్రజలకు వ్యతిరేకమైన పనులు చేస్తే ప్రభుత్వానికి చెడు పేరు వస్తుందని మొత్తం మీద ప్రభుత్వాల పేరు ప్రఖ్యాతలను పెంచాలన్న తగ్గించాలన్న పూర్తిగా పోలీసు వ్యవస్థ మీదనే ఆధారపడి ఉంటుందన్నారు.అలాంటి పరిస్థితులను సమానంగా అంచనాలు వేస్తూ ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థను ప్రజల కొరకు ఉపయోగించినట్లయితే మంచి ఫలితాలను రాబట్టుకోగలరని సూచించారు.పోలీసుల భయం లేకపోతే సమాజం దారి తప్పుతుందని నేటి పరిస్థితులను అంచనా వేస్తేనే ఎంతో దుర్బలమైన పరిస్థితిలు ఏర్పడి ఉన్నాయని వాటన్నిటిని నియంత్రించడానికి కూల్చి వేయడానికి పోలీసు ఉన్నత అధికారులు కఠోరంగా శ్రమించాల్సి వస్తుంది అన్నారు.ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతున్న తట్టుకుంటున్నారని కొన్ని సందర్భాల్లో ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నప్పుడు ఆందోళన చెందుతారని గుర్తు చేశారు.ప్రస్తుత పోలీసు వ్యవస్థలలో విపరీతమైన రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోయాయని ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా పరితపిస్తున్న పోలీస్ అధికారులను గుర్తించి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అమరులైన పోలీస్ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తున్న ప్రతి పోలీస్ అధికారిని గౌరవించాలన్నారు. వాతావరణాల లోపం వల్ల విస్తృతమైన ఇబ్బందులు ఏర్పడుతున్నప్పుడు ముందుండి ప్రజలను కాపాడేది మాత్రం పోలీసులేనని గుర్తు చేసుకోవాలన్నారు యువత ప్రాణాలను కాపాడడంలో కూడా పోలీస్ పాత్ర కీలకంగా మారిపోయిందన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఉన్నతాధికారుల సూచనలను ఎక్కడ వమ్ము చేయకుండా పనిచేయగల సమర్థతను కనపర్చినప్పుడే అమరవీరుల ఆశయాలకు ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళము అవుతామని అదే సందర్భంలో పోలీస్ వ్యవస్థలో పనిచేస్తున్న అధికారులు అత్యధికంగా సంపాదించుకుంటున్నారని ప్రతి ప్రాంతంలో పనిచేస్తున్న పోలీసులు ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించడంలో మాత్రం ఎక్కడా తగ్గడం లేదనేది దేశమంతా భావిస్తున్నారని పోలీస్ వ్యవస్థ కలతప్పడానికి గల కారణం రాజకీయమేనని ఇకనైనా గుర్తించి ఎవరైతే కొంతమంది పోలీస్ ఉన్నతాధికారులు ప్రభుత్వాలను సైతం పట్టించుకోకుండా విధి నిర్వహణలో ముక్కుసూటిగా ఉంటూ నిజాయితీగా ఉంటూ అవసరమైతే ప్రాణాలనైనా వదులుకుంటూ, ఉద్యోగాలనైనా వదులుకుంటూ న్యాయం కోసం ధర్మం కోసం రక్షణ కోసం పాటుపడుతున్నారో అలాంటి వాళ్లను ఆదర్శంగా తీసుకొని పోలీసు వ్యవస్థను బాగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గతంలో ఉన్నంత నమ్మకం పోలీస్ వ్యవస్థపై ప్రస్తుత దినాల్లో లేకుండా పోయిందన్నారు దానికి కారణం కొంతమంది పోలీస్ అధికారులు రాజకీయాలకు ప్రభావితులవుతూ రాజకీయ నాయకులకు సన్నిహితులు అవుతూ పోలీస్ వ్యవస్థ సేవలను రాజకీయ సేవలుగా మలుస్తూ పనిచేస్తున్నారని సమాజం భావిస్తుందన్నారు.సమర్థవంతమైన సేవలకు కట్టుబడి ఉన్నప్పుడే అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోగలమని అన్నారు.

## ప్రీ.పీహెచ్డీ పరీక్షలను సందర్శించిన కే.యూ వి.సి



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కేంద్రంలో ప్రీ. పిహెచ్డి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 187 మంది అభ్యర్థులలో 180 మంది హాజరయ్యారు అని పరీక్షల కంట్రోలర్ ప్రొఫెసర్ కె. రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రాన్ని సందర్శించిన వారిలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. మనోహర్, ప్రొఫెసర్. ఎస్. నరసింహాచారి, పరీక్షల అదనపు కంట్రోలర్ డాక్టర్. పి. శ్రీనివాస, డాక్టర్.మమత, ఇతరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి.ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

హైదరాబాద్, డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇటీవల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సి. వి.ఆనంద్ ఐ.పీ.ఎస్ ని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు సి. వి. ఆనంద్ కి పూలమొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# తుని గురుకుల పాఠశాలలో దారుణం

**అమరావతి, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

బాలికకు మాయమాటలు చెప్పి పాఠశాల నుంచి బయటకు తీసుకెళ్లి ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన తుని బాలికల గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి స్కూల్ నుంచి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన నిందితుడు.. ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. విషయం తెలిసిన బాలిక బంధువులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నారాయణరావు అనే వ్యక్తి.. తరచూ గురుకుల పాఠశాలకు వెళ్లి బాలిక బంధువును అని చెప్పి ఆమెను తీసుకెళ్లేవాడని తెలుస్తోంది. కూడా గురుకుల పాఠశాలకు వచ్చిన నారాయణ... బాలికను ఎవరూ లేని ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆపై బాలికపై అత్యాచారం చేసేందుకు యత్నించాడు. స్థానికులు గమనించి నిలదీయగా అక్కడి నుంచి పరారయ్యాడు నిందితుడు. విషయం తెలిసిన బాలిక తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వాయుగుండంపై ఏపీ సర్కారు అలర్ట్

**అమరావతి, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం రాబోయే 12 గంటల్లోపు వాయుగుండంగా బలపడనున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాల వైపు కదులుతూ ఆ తదుపరి 12 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో అతిభారీ వర్షాల నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో హోం మంత్రి అనిత బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలిస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని అధికారులకు తెలియజేశారు. సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హోంమంత్రి అనిత వినతి చేశారు.

## కడుపు నొప్పితో వెళితే.. డెలివరీ అయింది

**అమరావతి, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మార్కెట్ వీధికి చెందిన మైనర్ బాలికపై.. ఆమె పెద్దమ్మ కొడుకైన చిరంజీవి అనే వ్యక్తి లైంగిక దాడి చేశాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. సదరు బాలిక తల్లి పనికి వెళ్లిన సమయంలో ఆమెకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు చిరంజీవి. దీంతో మైనర్ బాలిక గర్భవతి అయింది. తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెను.. తల్లి ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. ఆ కాసేపటికే మగబిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన వెంటనే ఆ శిశువు మరణించింది. కాగా, ఈ ఘటనపై పోలీసులు పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలిక నుంచి వాంగ్మూలం నమోదు చేసి.. నిందితుడిని చిరంజీవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఆరువేలు తగ్గిన బంగారం ధరం

### అంతర్జాతీయ పరిణామాలతో తగ్గుదల

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్న బంగారం బుధవారం భారీ తగ్గుదలను నమోదు చేసింది. ఒక్క రోజులోనే ఆరు వేల రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెటర్ల పది గ్రాముల బంగారం ధర బుధవారం ఉదయం రూ.1, 27, 200కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 16, 600కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో మంగళవారం ఔన్స్ (31.10 గ్రాములు) ధర తగ్గడం వల్లే బంగారం ధరల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ల బంగారం ధరం ఏకంగా 245 డాలర్లు క్షీణించింది. 4097 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు వెండి కూడా ఔన్స్ ధర 3.9 డాలర్లు తగ్గి 48.39 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి ధరలు కిలోకు దాదాపు రూ.2 వేలు తగ్గి రూ.1.80 లక్షలకు చేరుకున్నాయి. 2013 తర్వాత ఈ రెండు లోహాలు ఒక్క రోజులో ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. ఈ రెండు లోహాలు గరిష్టాలకు చేరువు కావడం, అంతర్జాతీయంగా డాలర్ తిరిగి బలోపేతం కావడం, పలు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లబడడం అంతర్జాతీయ విపణిలో బంగారం ధర పతనానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. మంగళవారంతో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.6 వేలు తగ్గింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.మరోవైపు విజయవాడలో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,200కు చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,600కు చేరుకుంది. కిలో వెండి ధర రూ.1,62,000కు చేరుకుంది.

# భారత్‌పై సుంకాలు తగ్గించే యోచన

### ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి

**వాషింగ్టన్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

సుంకాలను తగ్గించేందుకు భారత్ అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుంది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందానికి భారత్-అమెరికాలు చాలా దగ్గరగా ఉన్నాయని, దీంతో భారత దిగుమతులపై అమెరికా సుంకాలు 50శాతం నుండి 15 నుండి 16శాతానికి తగ్గనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంధనం, వ్యవసాయంపై ఆధారపడిన ఈ ఒప్పందంతో, క్రమంగా భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతులు తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపాయి. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఈ అంశంపై బుధవారం జాతీయ మీడియాలో ఒక కథనం ప్రచురితమైంది. అమెరికాతో చర్చల్లో భాగంగా, జన్యుపరంగా మార్పులు చేయని మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచడానికి భారత్ అనుమతించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొంది. ఈ ఒప్పందంలో సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను క్రమానుగతంగా సమీక్షించే యంత్రాంగం కూడా ఉండవచ్చని తెలిపింది. ఈ నెలలో జరగనున్న ఏసియన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ స్పందించాల్సి వుంది. మంగళవారం భారత ప్రధాని మోడీతో మాట్లాడానని, ఎక్కువగా వాణిజ్యంపై దృష్టిసారించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇంధనంపై కూడా చర్చలు జరిపామని ఆయన అన్నారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్, తాను చర్చలు జరిపామని మోడీ కూడా స్పష్టం చేశారు. చర్చలకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

# స్పష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమ్రతపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమ్రతా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమ్రతా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హావాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రతా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.


# అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి

**తిరువనంతపురం,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

కేరళ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు అంతకుముందు శబరిమలకు వెళ్తున్న క్రమంలో రాష్ట్రపతి పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఆమె హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ప్రమదం ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా హెలిప్యాడ్ కుంగిపోయింది. హెలికాప్టర్ చక్రం హెలిప్యాడ్ కాంక్రీట్‌లో కూరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిచేశారు.

# వీసి ఆఫీస్ చుట్టూ అసాంఘిక శక్తి

**సమయపాలన లేకుండా వీసీ కార్యాలయాన్ని బదునం చేస్తున్నాడు**
**అనుమతులు లేకుండా వీసీ చాంబర్లో చొరబడుతున్నాడు**
**కేయూలో భయంకరమైన అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు**
**వీసిని కలవాల్సిన వాళ్లను ఆటంకపరుస్తున్నాడు**
**వీసీ గౌరవానికి వీసీ హుందాతనానికి తీవ్రమైన మచ్చతెస్తున్నాడు**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

కేయూలో క్రిమినల్ ,నేరచరిత్ర కలిగినోడు సమయపాలన లేకుండా వీసీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ కాకతీయ విశ్వవిద్యాలయ వీసికి చెందిన అత్యంత విలువైన సమయాన్ని వృధా చేస్తుండడమే కాకుండా ఇతరులను వీసిని కలవకుండా ఆటంకపరుస్తూ ఇతరులు వీసీతో మాట్లాడనివ్వకుండా సమస్యల పరిష్కార మార్గానికి సంబంధించిన విషయాలు మాట్లాడుతున్న సందర్భంలో,పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని వీసీకి తెలియపరుస్తున్న సందర్భంలో ఎవరి అనుమతులు లేకుండా నేరుగా లోపలికి చొచ్చుకొని వస్తూ వీసీ చాంబర్లో కూర్చోండి పలువురు మాట్లాడే మాటలకు వింటూ ఎగతాళిగా చాడీలు చెబుతూ ఇబ్బందికరమైన వాతావరణాన్ని సృష్టిస్తుండడమే కాకుండా వీసీ కార్యాలయ పరువును తీస్తున్నాడని కేయూలోని అన్ని వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి.ఇతరులు వీసితో మాట్లాడుతున్న సందర్భంలో లోనికి రావద్దనే కనీసం ఇంకిత జ్ఞానం లేకుండా, బుద్ధిలేకుండా లోపల చొరబడి ఇబ్బందికరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాడు.గతంలో పలు విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తి వీసీ కార్యాలయం చుట్టూ పదేపదే తిరుగుతుండడం ఇతరులపై చాడీలు చెప్తుండడం గమనిస్తున్న విశ్వవిద్యాలయ మేధావులు ఇలాంటి వ్యక్తిని వీసీ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటే కార్యాలయానికి ఉన్న గౌరవ మర్యాదలు పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హుందాతనానికి అర్హత లేని వాళ్ళు సభలపై సమావేశాల్లో సెమినార్స్ నిర్వహణ సమయాల్లో వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం,ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ లతోపాటు సమానంగా కూర్చుంటూ విశ్వవిద్యాలయ సభ్య సమాజాన్ని తీవ్రమైన అవమాన పరుస్తున్నారని ఇకనైనా కేయూ ఉన్నత అధికారులు వాటన్నిటిని పసిగట్టి అలాంటి అక్రమార్కున్ని ఆగడాలను అరికట్టి సమయపాలన లేకుండా వీసీ కార్యాలయం రిజిస్ట్రార్ కార్యాలయంలోనికి చొరబడనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొని విశ్వవిద్యాలయ పరువును కాపాడాలని ఏకకంఠంతో కోరుతున్నారు.

**జంతుశాస్త్రంలో జలగ అతి త్వరలో.**

# ఐదేండ్లలో మెడికల్ కాలేజీ నిర్మాణం జరగలేదు

**పీపీపీ మోడల్‌లోనే కాలేజీల నిర్మాణాలు : మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**



మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. ఐదు వేలకోట్లు పనులకు ఐదు వందలకోట్ల పనులు చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో పది మెడికల్ కళాశాలలు పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు. జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు. ఆయన వచ్చి కట్టే వరకు విద్యార్థులు నష్టపోయారని.. అయినా జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే డెబ్బై శాతం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలను కాశారా అంటూ ఫైర్ అయ్యారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారని మంత్రి మండిపడ్డారు. ఉద్దానం విషయంలో కూడా రాద్ధాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై చర్చిస్తున్నామని.. అన్నీ సర్దుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# రవాణాశాఖలో ఎఐ సాంకేతికత అమలు

**షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన**
**ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి**
**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

**సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు**
**ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం**
**నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు**

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

# పత్రికా కార్యాలయాలపై దాడులు దారుణం : అల్లం నారాయణ

మొదటి పేజీ తరువాయి..

ఖండిస్తున్నామని చెప్పారు. వార్తల విషయంలో బేధాభిప్రాయాలు ఉన్నప్పుడు న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళ్లాలి తప్ప ఈ రకమైన భౌతిక దాడులకు ప్రయత్నించడం ఎంత మాత్రం సమంజసం కాదని, బావ ప్రకటన స్వేచ్ఛకు ఇది గొడ్డలిపెట్టని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛ హక్కును హరించే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించడాన్ని వారు తప్పుపట్టారు. దాడికి పరోక్షంగా కారకులైన వారితోపాటు ప్రత్యక్షంగా పాల్గొన్న వారు ఎంతటి వారైనా వాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రకమైన దాడులకు పూనుకుంటే జర్నలిస్టు సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. జర్నలిస్టు సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రజలకు వాస్తవాలను వివరిస్తాయని చెప్పారు.

# తిరుమలలో కుండపోత వర్షం

**జలమయం అయిన మాడవీధులు**
**కనువిందు చేస్తున్న జలపాతాలు**

**తిరుమల,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు తడిసి ముద్దవుతున్నారు. మరోవైపు తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. తిరుమల మాడవీధులన్నీ జలమయం అయ్యాయి. భక్తులు వర్షంలో తడుస్తూనే దర్శనాలకు పరుగెత్తారు. కుండపోత వర్షానికి చలి తోడు కావడంతో భక్తులు వణికి పోయారు. వర్షం ప్రభావం నేపథ్యంలో ఘాట్ రోడ్‌లో ప్రయాణించే వాహనాల డ్రైవర్లను తితిదే అప్రమత్తం చేసింది. వర్షం ప్రభావం నేపథ్యంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు. ఇకపోతే వర్షం కారణంగా తిరుగిరులు సరికొత్త శోభ సంతరించుకున్నాయి. శేషాచలం అటవీ ప్రాంతంలోని జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. ఎగువన కురిసిన భారీ వర్షాలతో ఒకటో కనుమరహదారిలో ఉన్న మాల్వాడి గుండం జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. అలిపిరి శ్రీవారి పాదాల చెంత ఉన్న కపిలతీర్థం జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. ఏడుకొండల్లో పరచుకొన్న పచ్చదనం.. ఎత్తైన ప్రాంతం నుంచి దూకుతున్న జలపాతాలు భక్తులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. కపిలతీర్థం వద్ద జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పుష్కరణిలో భక్తులను స్నానానికి అనుమతించడం లేదు. అయితే జలపాతాలను వీక్షించేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

**ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు**
**ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి**
**ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు**



**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం





**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

మేడారం మహాజాతర ఏర్పాట్లపై ఈ రోజు సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మాట్లాడుతూ...మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్%-%3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించ నున్నారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు, పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో 24o9 ఫారెస్ట్ రోడ్లు (కచ్చా నుండి డబుల్ లేన్) రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్ లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్. అండ్. బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య, తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క%-%సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీ.జీ.పీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, ములుగు ఎస్పీ, ఐ.టి.డి.ఏ.పి.ఓ చిత్ర మిశ్రా, డి.ఎఫ్.ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఎలక్ట్రిసిటీ సి.ఎం.డి వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ తమ ఇన్పుట్ అందించారు.

## కాంగ్రెస్ పార్టీలో యువతకే బంగారు భవిష్యత్తు.

టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్




**ఆత్మకూర్ జై భీమ్ న్యూస్:-**

కాంగ్రెస్ పార్టీలో యువతకే పెద్దపీట వేస్తుంది పార్టీ కోసం పనిచేసే యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు గడ్డం విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని అది గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంబి మోగిస్తుందని యువత అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేతలకు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భరోసానిచ్చారు.

## పేదల ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

బాధిత కుటుంబానికి మరోసారి రూ.2,50,000/-ల ఎల్.ఓ.సి కాపీనీ నేడు వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

ఆపధకాలంలోఅండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపిన సింగారపు ప్రియాంజలి కుటుంబ సభ్యులు..



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

హైదరాబాద్ హయత్ నగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు నేడు హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన సింగారపు ప్రియాంజలి అనారోగ్య సమస్యతో మరోసారి బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్.ఓ.సి నుంచి రూ. 2,50,000, నేడు మరొక్క 2,50,000 మొత్తం (ఐదు లక్షల రూపాయల రూపాయలు ఎల్.ఓ.సి కాపీనీ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం సింగారపు ప్రియాంజలి కుటుంబ సభ్యులకు ఎల్.ఓ.సి కాపీనీ అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సింగారపు ప్రియాంజలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు....

## బాలిక కిడ్నాప్, అత్యాచరం కేసులో 32ఏళ్ల జైలు

### నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**నల్లగొండ,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్‌పై అత్యాచారం కేసులో దోషికి 32యేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 75వేల రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ఇంఛార్జీ జడ్జి రోజారమణి తీర్పును వెలువరించింది. 2022 లో నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఈతీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2022 సెప్టెంబర్ 20న నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం కు చెందిన బాలిక నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌నకు గురైంది. పోలీసుల విచారణలో పానగల్ కు చెందిన గురిజాలా చందు ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో చందుపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పీఎస్ లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దఫాలుగా కేసు విచారణ చేపట్టిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు.. తుది తీర్పును బుధవారం వెలువరించింది. సాక్ష్యాలు విన్న తర్వాత తుది తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి.. నిందితుడు చందూను దోషిగా తేల్చింది.. అతనికి 32ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 75వేల రూపాయల జరిమానా తోపాటు బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు. ఐవోలుగా ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత ఎస్.హెచ్.ఓ సైదులు, సి.ఐ రాఘవరావు వ్యవహరించారు. లైసెన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేంధర్,సి.డి.ఓ సుమన్, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరలించే బస్సులను సరైన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా నడుపుతున్నాయని,ఇది విద్యార్థుల ప్రాణాలకు తీవ్ర ముప్పు అని తెలంగాణ సామాజిక స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు తక్షణమే ప్రైవేట్ స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేని వాహనాలను రోడ్లపై నడవనీయకూడదని, విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడే స్కూల్ మేనేజ్‌మెంట్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భద్రత పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం ప్రాణ నష్టాలకు దారి తీస్తుందని మీసాల లక్ష్మీనివాస్ హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే స్కూల్ బస్సుల స్థితిగతులను తెలుసుకోవాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. “విద్యార్థుల భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎటువంటి రాజీ ఉండరాదు. పిల్లల ప్రాణాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని మీసాల లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

## పోలీస్ జాగృతి కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం రావాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో ముచ్చటించారు. ఈ సందర్బంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూఢ నమ్మకాలు,షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని. అదే విధంగా కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంత్సరాలు గా సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టలపై ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళిక ను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుండి పూర్తి సమాచాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు తెలపడంతో పాటు, కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఏసీపీ, ఎస్. బి 2 జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

## సర్ఫరాజ్‌పై కాంగ్రెస్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబర్22(జై భీమ్ న్యూస్) :**

బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌ను బీసీసీఐ పక్కనపెట్టేసింది. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగే ఇండియా ఏ జట్టును ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ బృందంలో సర్ఫరాజ్ ఖాన్ లేకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. భారతీయ జట్టు ఎంపిక ప్రక్రియలో మతపరమైన పరిణామాలు జరుగుతున్నట్లు కాంగ్రెస్ నేత షమా మొహమ్మద్ ఆరోపించారు. ఆ ఇంటి పేరు ఉన్నందుకే సర్ఫరాజ్‌ను ఎంపిక చేయలేదా అని ఆమె అడిగారు. ఇలాంటి అంశాల్లో చీఫ్ కోచ్ గౌతం గంభీర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో తమకు తెలుసు అని ఆమె పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. క్రికెట్ జట్టును మతం ఆధారంగా విభజించాలని చూస్తున్నట్లు బీజేపీ ఆరోపించింది. వాస్తవానికి సర్ఫరాజ్ ఖాన్ చివరిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఆడాడు. ఇక గాయం వల్ల ఇటీవల ఆస్ట్రేలియా ఏతో జరిగిన సిరీస్‌కు కూడా ఎంపిక చేయలేదు. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగే సిరీస్ కోసం భారత కెప్టెన్‌గా రిషబ్ పంత్‌ను ఎంపిక చేశారు. రిషబ్ మళ్లీ జట్టులోకి రావడం వల్ల సర్ఫరాజ్‌ను పక్కనపెట్టేశారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై రాజకీయ వివాదం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి షమా మొహమ్మద్ ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# పాలకుర్తిలో పోలీసు అమర వీరులకు ఘన నివాళులు

**జనగామ జిల్లా: జై భీమ్ న్యూస్**

పాలకుర్తి మండల కేంద్రంలో అక్టోబర్ 21 పోలీస్ సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని "ఫ్లాగ్ డే" వారోత్సవాల్లో భాగంగా, సీఐ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక పోలీసులు, స్కూల్ విద్యార్థులతో కలిసి గుడివాడ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు క్రోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో,పాలకుర్తి ఎస్సై లు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ రాజకుమార్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



## పింగిళి కాలేజీ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి ప్రిన్సిపాల్ అభినందన



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న మాదరాజు శ్రావ్యశ్రీ బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 11-13 తేదీలలో జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీల ద్వారా, 2025లో అఖిల భారత బాల్ బ్యాడ్మింటన్ జాతీయ పోటీకి ఎంపికైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అభినందనలు తెలుపుతూ , విద్యార్థినిలు విద్యాభ్యాసం లోనే కాకుండా క్రీడారంగంలో కూడా రాణించటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఇటీవల ఆమె ఆగస్టు 22 నుండి 24 వరకు ఆదిలాబాద్ (గోలేటి)లో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో పాల్గొని 2వ స్థానంలో, సెప్టెంబర్ 24 నుండి 28 వరకు తమిళనాడు (దిండిగల్)లో జరిగిన సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్‌లో 5వ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ జి. జ్యోతి, అధ్యాపక బృందం,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్లా..?

### దౌర్భగ్యస్థితి కాంగ్రెస్ సర్కారు : బండిసంజయ్ ఫైర్

**హైదరాబాద్, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

## చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

పండగల సందర్భంలో చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి- దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్-చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి- దనపూర్ (07049), 27న దనపూర్-చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, కట్ని, మైహర్, సత్నా, ప్రయాగ్‌రాజ్ చౌకి, పండిట్. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సర్, అరా స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.

## తాగిన మైకంలో తండ్రిని కడతేర్చిన కొడుకు

**హైదరాబాద్, అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

తాగిన మైకంలో కన్నతండ్రిని అతిదారుణంగా హత్య చేసిన ఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా ములుగు మండలం అచయిపల్లి గ్రామానికి చెందిన నిజాముద్దీన్.. తన కుమారుడు షేక్ సాతక్‌తోపాటు అతడి స్నేహితుడితో కలిసి మంగళవారం రాత్రి మద్యం సేవించారు. అనంతరం ఆ మద్యం మత్తులో తండ్రి కొడుకుల మధ్య మాటమాట పెరిగింది. దీంతో వారిద్దరు ఘర్షణకు దిగారు. పక్కనే ఉన్న బండరాయి తీసుకుని.. కన్నతండ్రిపై దాడి చేశాడు. ఈ ఘటనలో తండ్రి నిజాముద్దీన్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని నిందితుడు షేక్ సాతక్‌తోపాటు అతడి స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక నిజాముద్దీన్ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నిజాముద్దీన్ కుటుంబ సభ్యులు.. ఆసుపత్రికి చేరుకున్నారు.

## పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ సహకారం తో కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ వైభవాన్ని తీసుకుద్దాం.కే.యూ వి. సి, కే. ప్రతాప్ రెడ్డి





**జై భీమ్ న్యూస్ (కే.యూక్యాంపస్)**

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షతన, ఆగష్టు నెల లో 19 నుంచి 21 మధ్య నిర్వహించిన తెలంగాణా సైన్సు కాంగ్రెస్ విజయవంతం సందర్భంగా, సెనెట్ హాల్ లో అక్టోబర్ 22 వ తేది సాయంత్రం ఏర్పాటు చేసిన "ధన్యవాద/కృతజ్ఞత సమావేశం" లో ముఖ్య అతిదిగా పాల్గొని ఉద్యోగుల ను ఉద్దేశించి ప్రసంగించారు, ప్రతిష్టాత్మక మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ విజయవంతం లో ప్రతి ఒక్కరి సమిష్టి కృషి ఉంది అన్నారు, తెలంగాణా సైన్సు కాంగ్రెస్, స్నాతకోత్సవ ము ల తో కాకతీయ విశ్వవిద్యాలయం ఏదైనా సమావేశం నిర్వహించగలదు అనే నమ్మకాన్ని కలిగించారు అన్నారు, మొత్తం 14 దిస్సిప్లిన్ లు,60 మంది జాతీయ స్థాయి నిపుణుల చే ప్రసంగాలు, ప్లీనరీ సమావేశామం, చాల గొప్పగా చొప్పుకోవచ్చు అన్నారు, వసతి, భోజనం, సైన్సు మీటింగ్ లు అందరిని ఆకటుకున్నాయి అన్నారు, గత సంవత్సర కాలం లో అకాడమిక్ గా, నిర్వహణ పరంగా ఎన్నో సదించం అన్నారు, విశ్రాంత ఉద్యోగుల ప్రయోజనాలు కల్పించం అన్నారు, విశ్వవిద్యాలయ బ్లాక్ గ్రాంట్ రూపాయలు 145 కోట్లు చేరుకుంది అన్నారు, అదే విధంగా 50.00 కోట్లు అబివృద్ధి గ్రాంట్ సాదించ గలిగం అన్నారు, రుసా నిధుల తో 37 వ్యక్తిగత ప్రాజెక్ట్ లు, 5 రీసెర్చ్ సెంటర్ లు, 73 మంది రీసెర్చ్ ఫెలో ల తో వినియోగం లోనికి తేవటం జరిగింది అని, కే హబ్ ను టి.హబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది అన్నారు,గోల్డెన్ జూబిలీ కి అడుగులు వెసం అన్నారు, బోధనేతర ఉద్యోగుల ప్రమోషన్ లు చేపట్టాం అన్నారు, పేస్ రెకగ్నిషన్ హాజరు తీసుకోని వస్తాం అన్నారు, న్యాక్ గుర్తింపు తో పాటు ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ర్యాంకింగ్ పెంచుకోవాలి అన్నారు, నియామకం చేపట్టనికి చర్యల ప్రయత్నం జరుగుతుంది అన్నారు, ఫార్మసీ గోల్డెన్ జూబిలీ సంబరాలు 3 ప్రదేశాలలో నిర్వహించం అన్నారు, కాంట్రాక్టు టీచర్ ల వయో పరిమితి 65 కి పెంచాం మని అన్నారు, పి.జి. పరిశోధన లో కాంట్రాక్టు టీచర్ సేవలు వాడుకుంతం అన్నారు, ఆర్ట్స్ కాలేజీ సెంటినరీ సంబరాలు జరుపుకోవటానికి సిద్దంగా ఉంది అన్నారు, తెలంగాణా అకాడమి అఫ్ సైన్సు బాధ్యులు ఆచార్య ఎస్.ఎం రెడ్డి, ఆచార్య సంజీవ రెడ్డి, ఆచార్య లక్ష్మా రెడ్డి, ఆచార్య రవీందర్, ఆచార్య సారంగపాణి తో పాటు లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి. వెంకటరం రెడ్డి తమ అనుభవాలు పంచుకున్నరు, ఈ కార్యక్రమం లో వివిధ కమీటిల బాధ్యులు,అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా "తెలంగాణా సైన్సు కాంగ్రెస్ కు సంబందించిన సంగ్రహణ వివరణ పుస్తకం" వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి,అతిధుల చేతుల మీదగా ఆవిష్కరించారు, తెలంగాణా సైన్సు కాంగ్రెస్ విజయవంతం కావటం ప్రధాన భూమిక వహించిన వివిధ కాలేజీ లు, విభాగాలు,కమిటీ లు, అధికారులు,ఉద్యోగులను జ్ఞాపిక తో సన్మానించారు.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్): తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం

### ఉగ్రవాదంపై జైషే ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్
### పలు జాతీయ మీడియాల్లో కథనాలు

**ఇస్లామాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

మహిళలను మతపరమైన ఉగ్రవాదంలోకి లాక్కొచ్చేందుకు జిహాదీ గ్రూపులు కొత్త స్కెచ్ వేస్తున్నాయి. దీంతో తమ ఉగ్రముఠాను విస్తరించాలన్న కుట్రలతో పనిచేస్తున్నట్లు సమాచారం. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్లు ఇటీవల నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిఘా వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు తెలిపాయి. ఈ కోర్సుకు 'తౌఫత్ అల్ ముమినాత్'గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది. జైషే చీఫ్ మసూద్ అజార్ చె÷-లలెళ్లు సాదియా అజార్, సమైరా అజార్ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. కాగా మసూద్ మరో సోదరి సమైరా భర్త.. పుల్వామా ఉగ్రదాడి కుట్రదారు ఉమర్ ఫరూక్ గతంలో భారత భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ప్రస్తుతం వీరిరువురూ మహిళా బ్రిగేడ్ సభ్యులకు ఆన్‌లైన్ కోర్సులో మతపరమైన, జిహాద్‌కు సంబంధించిన పాఠాలను బోధించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇతర మహిళలను కూడా ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి ఈ బ్రిగేడ్ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలతో పాటు బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను సభ్యులుగా నియమించు కున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8 నుంచి సెషన్లు ప్రారంభం కానున్నాయని.. ఇందులోభాగంగా ప్రతిరోజు 40నిమిషాల పాటు మసూద్ చె÷-లలెళ్లు, కమాండర్ల కుటుంబసభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి కొంత మొత్తంలో విరాళాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ఇటీవల నిఘా వర్గాలు హెచ్చరించాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లతో జమ్మూకశ్మీర్, యూపీ వంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో భారత అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం.

## రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

**న్యూఢిల్లీ, అక్టోబర్22(జై భీమ్ న్యూస్) :**

అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కేయూ జంతు శాస్త్ర విభాగ అధిపతిగా ఆచార్య వై. వెంకయ్య నియామకం



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర (జూలోజి) విభాగ అధిపతిగా ఆచార్య వై. వెంకయ్య నియమితులయ్యారు. ఈ నియామకాన్ని విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం రెండు సంవత్సరాల కాలానికి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత విభాగాధిపతి ఆచార్య షమితా పదవీ కాలం పూర్తికావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వై. వెంకయ్యను అభినందించారు.

# కేయూలో రూ.3.5 కోట్ల వ్యయంతో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ నిర్మాణానికి వీసీ భూమిపూజ



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో రూ. 3.5 కోట్ల వ్యయంతో నిర్మించబోయే "సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ బిల్డింగ్" కు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. రుసా నిధుల ద్వారా నిర్మించబడుతున్న ఈ భవనం మొత్తం రెండు అంతస్తులతో, ప్రతి అంతస్తు 6,786 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగి ఉండనుంది. ఈ భవనంలో రుసా నిధుల ద్వారా పొందిన ఆధునిక శాస్త్రీయ పరికరాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు పరిశోధకులు విద్యా, పరిశోధన అవసరాల కోసం వినియోగించుకోనున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ు సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ విశ్వవిద్యాలయంలో శాస్త్రీయ పరిశోధనలను మరింత బలోపేతం చేస్తుంది. పరిశోధక విద్యార్థులకు ఆధునిక పరికరాల వనరులు లభించడం వల్ల నాణ్యమైన పరిశోధనలకు దోహదం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ సుకుమారి, ఆచార్య ఎం. నవీన్, రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య మల్లికార్జున రెడ్డి, వివిధ కళాశాలల డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, ప్రాజెక్ట్ అధికారులు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే టీజీఈడబ్ల్యూఐడిసి డిప్యూటీ ఇంజనీర్ రామిశెట్టి రవీందర్, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ)**
**బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి**
**గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ప్రజాస్వామ్య విలువలను కాపాడే ధ్యేయంతో, సమాజంలో సత్యం, నిజాయితీకి ప్రతీకలైన మీడియా సంస్థలపై దాడులు జరగడం తీవ్రంగా ఖండనీయమైన చర్య అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల వరంగల్‌లోని నమస్తే తెలంగాణ దినపత్రిక యూనిట్ కార్యాలయంపై జరిగిన దాడి యత్నం నేపథ్యంలో స్పందించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. మీడియా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభం. ప్రజల సమస్యలను, పరిపాలన లోపాలను వెలుగులోకి తీసుకురావడమే పత్రికల ధర్మం. అటువంటి పత్రికా సంస్థలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు. ఇది కేవలం ఒక పత్రికపై దాడి కాదు, భావప్రకటన స్వేచ్ఛపై దాడి అని తెలిపారు.దవార్తల విషయంలో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా, వాటిపై ఖండనలు ఇవ్వడం లేదా వివరణలు ఇవ్వడం సాంస్కృతిక ప్రజాస్వామ్య విధానం అని, కానీ భౌతిక దాడులు, బెదిరింపులు చేయడం అసభ్యకరమని గడ్డం రాజిరెడ్డి అన్నారు. ఎవరు చేసినా దాడులు అంగీకారయోగ్యం కావు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలంటే నాయకులు విమర్శలను తట్టుకోవడం నేర్చుకోవాలి. కానీ విమర్శలను అణిచివేయడానికి దాడులకు దిగడం అంటే మీడియా స్వేచ్ఛను నాశనం చేయడమే అని ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ మాట్లాడుతూ ు భావప్రకటన స్వేచ్ఛపై దాడి జరగడం మీడియా వర్గాలను మాత్రమే కాదు, ప్రతి పౌరుడిని ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఘటనలో పాల్గొన్న వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలి," అని డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే నాయకులు ఇంకా పేర్కొన్నదేమంటే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, మీడియా సంస్థల రక్షణకు కట్టుబడి ఉండాలని అన్నారు. వారు సమాజంలోని అన్ని వర్గాలను మీడియా స్వేచ్ఛను కాపాడే దిశగా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఆదివాసీల అస్తిత్వ పోరాట యోధుడు కొమరం భీమ్

**వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**



ఆదివాసీల అస్తిత్వ పోరాట యోధుడు, న్యాయహక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహానాయకుడు కొమరం భీమ్ అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం ప్రాంగణంలో, విశ్వవిద్యాలయ ఎస్సీ/ఎస్టి సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ 124వ జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ు కొమరం భీమ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. 'జల్, జంగల్, జమీన్' అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఈ తరానికి మార్గదర్శకం. విశ్వవిద్యాలయ స్థాయిలో ఆయన పేరిట జాతీయ సదస్సు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ ు కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన యోధుడు. ఆదివాసీల అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన దీపస్తంభం ఆయన అని కొనియాడారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ ు పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో కొమరం భీమ్ గౌరవనీయమైన పాత్ర పోషించారు. ఆయన సేవలు చిరస్మరణీయమైనవి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ సుకుమారి, ఆచార్య ఎం. నవీన్ తో పాటు వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లల సంయోజకుడిగా వ్యవహరించారు.

# టీకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి





**జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాంబశివరావు**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు బుధవారం గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దర్మారం సబ్ సెంటర్, యుపిహెచ్సి కాశీబుగ్గలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్‌లను పర్యవేక్షించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయస్సు వరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా పిల్లలను వివిధ అంటువ్యాధుల నుండి రక్షించవచ్చు. తల్లిదండ్రులు కూడా ఈ టీకాల ప్రాముఖ్యతను అర్థం చేసుకొని, వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక ప్రకారం ప్రతి టీకా సమయానికి వేయించాలి," అని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం చాలా అవసరం. కాచి చల్లార్చిన నీటిని తాగాలి, నిల్వ ఉంచిన ఆహారం కాకుండా వేడి ఆహారం తీసుకోవాలి. ఇలా చేస్తే అంటువ్యాధులు, కీటకజనిత వ్యాధులను అరికట్టవచ్చు అని వివరించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. అలాగే ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి సమయానుకూలమైన వైద్యం అందించాలన్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడం ప్రతి ఆరోగ్య సిబ్బంది బాధ్యత. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు అని డాక్టర్ సాంబశివరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య సిబ్బంది కిరణ్ కుమార్, సదానందం, స్థానిక ఏఎన్ఎం కళావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**రుద్రేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ) :**





పరమశివుడి ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి,ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం అనేది శైవ భక్తులకే కాదు, ప్రతి హిందువుకూ ఒక పవిత్రమైన కాలం. పరమశివుని ఆరాధనకు ఈ మాసం ఎంతో అనుకూలంగా ఉంటుంది. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తూ, శివాలయాలకు వచ్చి పూజలు చేయాలని కోరుతున్నాను. మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి. ఈ కార్తీక మాసం అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలి అని ఆకాంక్షించారు.కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్,ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ,నాయకులు కుమార్ యాదవ్,నాగరాజు తదితరులు ఉన్నారు.

# పేట్‌బషీరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కాపాడిన హైడ్రా

**38 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ కంచె నిర్మాణం**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**





మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం పేట్ బషీరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 25/2 లోని 38 ఎకరాల భూమి చుట్టూ బుధవారం ఫెన్సింగ్ వేసింది. గతంలో భూమిని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (జే. ఎన్.జే.ఎ.ఏ. సి.హెచ్.ఎస్)కి రాష్ట్ర ప్రభుత్వం 2008లో కేటాయించింది. ఈ భూమిని జర్నలిస్టులకు కేటాయిస్తూ హెచ్.ఎం.డీ. ఏ కస్టడీలో ప్రభుత్వం ఉంచిన విషయం విధితమే. అయితే ఈ కేటాయింపులపై కొంతమంది కోర్టుకెళ్లడంతో అక్కడ జర్నలిస్టులకు ప్లాట్ల పంపిణీ జరగలేదు. కోర్టులో వివాదం ఉంటుండగానే.. మరోవైపు అక్కడ ఆక్రమణలు జరుగుతున్నాయని హైడ్రాకు జే.ఎన్.జే.ఎం.ఏ. సి.హెచ్. ఎస్.ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై అక్కడ రెవెన్యూ, హెచ్. ఎం.డీ.ఏ అధికారులు కూడా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, హెచ్. ఎం.డీ.ఏ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. ఆక్రమణలు జరిగినట్టు నిర్ధారించుకుంది. ఇప్పటికే కొంతమంది ఇళ్లు కట్టుకుని ఉండగా. వాటి జోలికి పోకుండా ఇంకా ఖాళీగా ఉన్న భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఈ విషయమై కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేయగా.కోర్టు తీర్పు ప్రకారం ఆ స్థలం కేటాయింపులు జరుగుతాయి.ఈ లోగా అక్రమణలు జరగకుండా ప్రభుత్వ భూమిని కాపాడుతున్నట్టు హైడ్రా స్పష్టం చేసింది. అలాగే అక్కడ ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారితో త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో రికార్డులను పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ చెప్పారు. ఈ సమావేశంలో హైడ్రా, రెవెన్యూ, హెచ్.ఎం.డీ.ఏ, మున్సిపల్ అధికారులు కూడా ఉంటారని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్**



**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ధి పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# 23 నుంచి కేంద్ర ప్రభారీ అధికారి పర్యటన

**తొలిరోజు పెనుగంచిప్రోలు మండలం**

**కేంద్ర జల సంఘం డైరెక్టర్ ఎన్.అశోక్‌బాబు**

**24న ఇబ్రహీంపట్నం మండలంలో క్షేత్రస్థాయి సందర్శనలు**

**విజయవాడ,అక్టోబర్22(జై భీమ్ న్యూస్) :**

జిల్లాలోని ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో పర్యటించి.. లక్ష్యాల సాధనలో పురోగతిని స్వయంగా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభారీ అధికారి / నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్ నేలపట్ల అశోక్‌బాబు ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. నెల 23వ తేదీన పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలుతో పాటు ముండ్లపాడు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యటించనుండగా.. 24వ తేదీన ఇబ్రహీంపట్నం మండలంలో ఇబ్రహీంపట్నంతో పాటు కాచవరం, కేతనకొండ, కొండపల్లి, జూపూడి, గుంటుపల్లి గ్రామాల్లో రోజంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు. ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు (ఎస్‌డబ్ల్యూపీసీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), ఉన్నత పాఠశాలలను సందర్శిస్తారు. అదేవిధంగా మండలస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించిన కీలక సామాజిక, ఆర్థిక సూచికల్లో పురోగతిపై చర్చించి అధికారులకు దిశానిర్దేశర చేస్తారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలతోనూ ప్రభారీ అధికారి అశోక్‌బాబు మమేకమవుతారు.

# ప్రజాసమస్యల పరిష్కరించాలి

**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**విజయవాడ,అక్టోబర్22(జై భీమ్ న్యూస్) :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్, అందరికీ ఇళ్లు అంశాలపై భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మి బుధవారం నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఇళక్కియ తో కలసి ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ అర్జీలలో అపరిష్కృతం గా ఉన్నవాటి వివరాలు శాఖల వారీగా, మండలాల వారీగా తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కార విషయంలో అలసత్వం చూపరాదని, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కీలక ప్రగతి సూచికల్లో (కె పి ఐ) ఐసిడిఎస్, పోలీస్ శాఖల అంశాలలో పురోగతి ఉండాలన్నారు. ఈ క్రాప్ నమోదు పక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లక్ష్మీ నరసింహం, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఏ.పోసి బాబు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి, డి ఎస్ ఎల్ ఓ వై.మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలి మాటలతో ఎంతకాలం మోసం

**మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**



రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# శ్రీలంలో మున్సిపల్ ఛైర్మన్ కాల్చివేత

**ప్రజాసమస్యలు తెలుకుంటుండగా దుండగుల కాల్పులు**

**కొలంబో,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

శ్రీలంకకు చెందిన ఓ రాజకీయ నేత పార్టీ ఆఫీస్‌లో దారుణ హత్యకు గురయ్యారు.వెలిగామా కౌన్సిల్ ఛైర్మన్ లసంత విక్రమశేఖర (38) బుధవారం తన కార్యాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సమయంలో ఇద్దరు దుండగులు ఆఫీస్‌లోకి చొరబడ్డారు. తమ వద్ద ఉన్న గన్‌తో విక్రమశేఖరపై పలురౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన విక్రమశేఖరను ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని.. దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. దాడికి కారణాలు తెలియాల్సి ఉంది. వెలిగామా కౌన్సిల్ నియంత్రణపై ప్రతిపక్ష సామాగి జన బలవేగయ (ఎూఏః) పార్టీకి అధికార పార్టీ 'నేషనల్ పీపుల్స్ పవర్' పార్టీకి మధ్య తీవ్ర పోరు ఉన్న నేపథ్యంలో కౌన్సిల్ ఛైర్మన్ హత్యకు గురికావడం అక్కడి రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

# ఎన్ఐఎ కస్టడీకి అబూబకర్ భార్య సైరాబాను

**కడప,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

కడప సెంట్రల్ జైలుకు వచ్చిన జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు.. రాయచోటిలో ఇటీవల అరెస్ట్ అయిన ఉగ్రవాది అబూబకర్ సిద్ధికి భార్య సైరా భానును కస్టడీకి తీసుకున్నారు. జులై 1న రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు.. అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీని తమిళనాడు ఐబీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ ఇద్దరు ఉగ్రవాదుల భార్యలనూ అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి కడప జైలుకు తరలించారు. ప్రస్తుతం ఉగ్రవాది అబూబకర్ సిద్ధికి భార్య సైరాబాను, మహమ్మద్ అలీ భార్య షమీం కడప సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే బుధవారం అబూబకర్ సిద్ధికి భార్య సైరాబానును ఎన్ఐఎ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. పీటీ వారెంట్ పై వారం రోజులు పాటు సైరా భానును కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. దీని కోసం సైరా బానును ఎన్ఐఏ అధికారులు విజయవాడకు తీసుకెళ్లారు.

# బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీని రద్దు చేస్తాం

**అధికారంలోకి రాగానే చర్యలు**

**మత్స్యకా ఆందోళనకారులకు బొత్స హామీ**

**అనకాపల్లి,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. బుధవారం వైఎస్సార్‌సీపీ బృందం వాళ్లను పరామర్శించి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ.. మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ జగన్‌కు వివరించారు. ఆయన ఆదేశాలతోనే మేం ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. కూటమి ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండని హెచ్చరించారు. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అంటూ పలువురు బొత్స వద్ద వాపోయారు.ఈ సందర్భంగా మత్స్యకారులున ఉద్దేశిస్తూ బొత్స మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మీ కోరికను నెరవేరుస్తారు. ఈ పోరాటంలో కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసులను.. జగన్ అధికారంలోకి వచ్చాక తొలగిస్తారు. మీతో పాటు మేము పోరాటం చేస్తాం. మీకు అండగా మేముంటాం. తప్పు చేసిన కూటమికి శిక్ష తప్పదు. మీరు చెప్పిన ప్రతి మాటను వైఎస్ జగన్ దృష్టికి వెళ్తాం. త్వరలో రాజయ్యపేటకు జగన్ వస్తారని బొత్స తెలిపారు. ఘాజయ్యపేట దీక్షాశిబిరానికి వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలను విధించారు. అయితే వాటిని దాటుకుని నేతలు అక్కడికి చేరుకున్నారు. దీనిపై బొత్స మాట్లాడుతూ.. రాజయ్యపేట పర్యటనపై అనేక ఆంక్షలు పెట్టారు. కనీస మానవత్వం లేకుండా కూటమి వ్యవహరిస్తోంది. గ్రామస్తులను ఆధార్ కార్డులు చూపించమని అడుగుతున్నారు. ఏమైనా సంఘ విద్రోహశక్తులా అని బొత్స నిలదీశారు.

# దానం బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు

**మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో కొండా సురేఖ, కొండా సుస్మిత వివాదం ముగిసిపోయిందని క్లారిటీ ఇచ్చారు. టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ తాజాగా మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో మా స్టార్ క్యాంపెయినర్ లిస్టులో దానం నాగేందర్ పేరు ఉంటే తప్పేంటి?. ముసుగులో గుద్దులాటలు అవసరం లేదు.. దానం నాగేందర్ సపోర్ట్ డైరెక్ట్ చేస్తున్నాడు. మా పార్టీకి మద్దతు ఇస్తే తప్పేంటి?. ఫిరాయింపుల అంశాన్ని స్పీకర్ చూసుకుంటారు. జీవన్ రెడ్డి చాలా రోజుల నుంచి అసంతృప్తితో ఉన్నారు. జీవన్ రెడ్డితో త్వరలోనే మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలపై కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మళ్ళీ ఇలాంటివి జరగవని కొండా దంపతులు ముఖ్యమంత్రితో చెప్పారు. కొండా సురేఖ వివాదం ముగిసింది. రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను ఢిల్లీ వెళ్తాం. డీసీసీల ఎంపిక పక్రియ పూర్తి చేస్తాం' అని చెప్పుకొచ్చారు.

# బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

**బంగారం 9వేలు.వెండి 7వేల తగ్గుదల**

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

**తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఇసి**

**హైదరాబాద్,అక్టోబర్22(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఇసి ధృవీకరించింది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యా భర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# రమ్యకృష్ణకు అంతమంది లైన్ వేశారా?

తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో స్ట్రాంగ్ ఉమెన్ క్యారెక్టర్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన హీరోయిన్ రమ్యకృష్ణ . ఇటీవల జీ తెలుగు షో జయమ్ము నిశ్చయమ్మురాలో సందడి చేసింది. గ్లామర్ హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన రమ్యకృష్ణ, రాఘవేంద్రరావు దర్శకత్వంలో వరుసగా సినిమాలు చేసి స్టార్ స్టేటస్ దక్కించుకుంది. ఇక బాహుబలిలో శివగామి పాత్ర ద్వారా కెరీర్‌లో మరో మెట్టు ఎక్కిన విషయం తెలిసిందే. తాజాగా జగపతి బాబు షోకి హాజరైన రమ్యకృష్ణ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అయితే రమ్యకృష్ణ ఎంట్రీతో షో హోస్ట్ జగపతిబాబు కుర్రాడిలా మారి, స్టైలిష్‌గా ప్రవర్తించడం, టీషర్ట్‌లో యంగ్ లుక్‌లో కనిపించడం, స్టెప్పులేసి రమ్యకృష్ణని ఇంప్రెస్ చేసుకోవడానికి ప్రయత్నించడం హైలైట్‌గా నిలిచింది. రమ్యకృష్ణ, తన ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్‌తో జగపతిబాబును కవర్ చేయడం, కౌంటర్ ఇచ్చి షోను మరింత ఆసక్తికరంగా మార్చడం ప్రేక్షకులను అలరించింది.మొత్తంగా రమ్యకృష్ణ, జగపతిబాబు మధ్య ఫన్నీ కౌంటర్ డైలాగ్స్, ఎంటర్టైనింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌లు షోను సక్సెస్‌ఫుల్‌గా మార్చనున్నాయి.'నీకు చిన్నప్పట్నుంచి చాలా మంది సైట్ కొట్టడం, ప్రేమించడం, పడి దొర్లడం.. అని జగపతిబాబు చెబుతుండగానే .. 'ఇన్‌క్లూడింగ్ యూ(నువ్వు కూడా) అంటూ జగ్గు బాయ్ ముఖం మీదే నవ్వుతూ చెప్పేసింది. దీనికి జగపతి బాబు కూడా స్మైలింగ్ ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రోమోలు నెట్టింట వైరలవుతున్నాయి. కాగా, రమ్యకృష్ణ పాజిటివ్, నెగటివ్ పాత్రలలో ఆకట్టుకుంటూ ఉంటే, జగపతిబాబు కూడా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పవర్‌ఫుల్ రోల్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇలాంటి ఎంటర్‌టైనింగ్ కంటెంట్, బలమైన పాత్రల కలయిక, ప్రేక్షకుల మన్ననలు రమ్యకృష్ణ, జగపతిబాబులని టాప్ ఫేవరేట్స్‌గా నిలబెట్టింది. జగపతిబాబు, రమ్యకృష్ణ కలిసి పలు సినిమాల్లో నటించారు. ఆయనకు ఇద్దరు, బడ్జెట్ పద్మనాభం తదితర చిత్రాల్లో హీరో, హీరోయిన్లుగా నటించారు. ఇక జగపతి బాబు ప్రస్తుతం విలన్ గా, సహాయక నటుడిగా రాణిస్తున్నారు. అలాగే టీవీ షోలకు హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు.






# కలెక్షన్లు రాబడుతున్న డ్యూడ్

కొన్ని కాంబినేషన్ల కోసం చాలా సందర్భాల్లో ముమ్మరంగా ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ, అనుకున్నప్పుడు వర్కవుట్ కావు. కానీ, అనుకోని సందర్భాల్లో స్క్రీన్ మీద తళుక్కుమంటాయి. అలాంటి కాంబో డ్యూడ్ మూవీకి కుదిరిందని అంటున్నారు ప్రదీప్ రంగనాథన్. ఆయన హీరోగా నటించిన సినిమా 'డ్యూడ్'. మమిత బైజు హీరోయిన్‌గా నటించారు. "డ్యూడ్‌లో నేను చేసిన కేరక్టర్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. అసలు ఇలాంటి రోల్ కెరీర్లో ఇంత ఎర్లీ స్టేజ్‌లో చేస్తానని నేను ఊహించనేలేదు. అందుకే ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. డైలాగులు కూడా రాత్రుళ్లు ఇంటికి తీసుకెళ్లి బట్టీపట్టేదాన్ని. నిద్రపోకుండా ప్రాక్టీస్ చేసేదాన్ని. లైన్స్ గుర్తుంటే కెమెరా ముందు ఎంతైనా ఎమోషన్స్ పండించడానికి వెసులుబాటు ఉంటుంది. ఆ విషయం డ్యూడ్‌తో నాకు బాగా తెలిసొచ్చింది. ఫ్యూచర్‌లోనూ ఇలాంటి కేరక్టర్లు వచ్చినప్పుడు ఈ ప్రాక్టీస్ ఉపయోగపడుతుంది" అని అన్నారు మమిత. అసలు మమితతో తనకున్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు ప్రదీప్ రంగనాథన్. "మమిత సినిమాల్లోకి రాకముందు ఓ షార్ట్ ఫిల్మ్ లో నటించారు. ఆమె అప్పుడాన్ని విరగ్గొట్టి తినే సీన్ నాకు చాలా బాగా నచ్చింది. నేను సినిమా చేసేటప్పుడు మమితను తీసుకోవాలనుకున్నా. కానీ ఆ సమయంలో వనంగాన్‌కి డేట్స్ ఇచ్చారు మమిత. (సూర్య చేయాల్సిన సినిమా వనంగాన్.. స్టార్ట్ కాకముందే ఆగిపోయింది. సూర్య ప్లేస్‌లో మరో హీరో చేశారు. సూర్యని అనుకున్నప్పుడు మమితను అనుకున్నారు. ఆ తర్వాత ఈక్వేషన్స్ మారిపోయాయి). అరే.. మంచి పెర్ఫార్మర్‌ని మిస్ అయ్యామే అనుకున్నా. కానీ డ్యూడ్ చేసే సమయంలో మమిత బైజును హీరోయిన్‌గా అనుకుంటున్నట్టు డైరక్టర్ చెప్పారు. వినగానే నాకు అప్పటిదాకా జరిగిందంతా కళ్ల ముందు తిరిగింది" అని అన్నారు ప్రదీప్ రంగనాథన్. ఈ దీపావళికి విడుదలైన డ్యూడ్ మూవీ సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తుంది. మరోవైపు భారీగా కలెక్షన్స్ కొల్లగొడుతుంది. ఈ చిత్రంలో మమితా, ప్రదీప్ జంటగా నటించిన సంగతి తెలిసిందే.

# మొదటి రోజు థామా కలెక్షన్లు ఎంతో తెలుసా?

నేషనల్ క్రష్ రష్మిక మందన, బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో దర్శకుడు ఆదిత్య సర్పోదర్ రూపొందించిన హారర్ కామెడీ చిత్రం 'థామా'. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్ దక్కించుకున్న ఈ చిత్రం మంచి వసూళ్లను రాబడుతుంది. ఈ చిత్రం తొలిరోజే రూ. 25.11 కోట్ల వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. అంతేగాకుండా ఆయుష్మాన్ ఖురానా కెరీర్‌లో మొదటిరోజు ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి చిత్రంగా 'థామా' చిత్రం నిలిచింది. మరోవైపు వీకెండ్ వస్తుండటంతో ఈ కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాను మాడాక్ ఫిల్మ్స్ నిర్మించింది.








# బాలీవుడ్‌లో బిజీగా మారిన శ్రీలీల

పైకి ఖాళీగా ఉన్నట్లే కనిపిస్తుంది కానీ నిజానికి చాలా బిజీగా ఉన్నారు శ్రీలీల. అస్సలు ఖాళీ లేకుండా ఉన్నారీ భామ. ఓవైపు టాలీవుడ్.. మరోవైపు బాలీవుడ్.. ఇంకోవైపు కోలీవుడ్.. అన్ని ఉడ్లలో మోస్ట్ వాంటెడ్ అయిపోతున్నారు శ్రీలీల. ముఖ్యంగా ముంబై నుంచి అమ్మడికి అదిరిపోయే అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ కార్తిక్ ఆర్యన్ హీరోగా శ్రీలీల హిందీలో డెబ్యూ చేస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుంది. 2026 ఫస్టాఫ్‌లో విడుదల కానుంది ఈ చిత్రం. ఇది సెట్స్‌పై ఉండగానే.. మరో రెండు మూడు ఆఫర్స్ శ్రీలీల ఖాతాలో చేరిపోయేలా ఉన్నాయి. మరోవైపు రణ్‌వీర్ సింగ్‌తో అట్లీ దర్శకత్వంలో ఓ యాడ్ చేసారు శ్రీలీల. దీన్ని ఏకంగా ఓ సినిమా రేంజ్‌లో తెరకెక్కించారు అట్లీ. తెలుగులోనూ ఫుల్ బిజీగా ఉన్నారు శ్రీలీల. ఇప్పటికే పవన్‌తో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ పూర్తి కాగా.. మాస్ జాతర అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ రెండింటి తర్వాత శ్రీలీల తెలుగులో గ్యాప్ తీసుకుంటున్నారు. మరోవైపు తమిళంలో పొంగల్‌కు పరాశక్తితో రాబోతున్నారు. మూడు ఇండస్ట్రీలను కవర్ చేస్తూ సూపర్ బిజీ అయిపోయారు ఈ బ్యూటీ. వరస సినిమాలైతే చేస్తున్నారు కానీ విజయాల విషయంలో మాత్రం కాస్త వెనకబడ్డారు శ్రీలీల. చివరగా గుంటూరు కారం పర్లేదనిపిస్తే.. భగవంత్ కేసరి హిట్ లిస్టులో చేరింది. ఆ తర్వాత పుష్ప 2లో కిస్ కిస్ కిసిక్ పాటతో దేశాన్ని ఊపేసారు ఈ బ్యూటీ. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేస్తున్నారు. మరి ఇందులో ఆమె కోరుకున్న విజయం ఏ ఇండస్ట్రీ నుంచి వస్తుందో చూడాలి.

# స్పీడ్ పెంచిన శ్రీనిధి శెట్టి

టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ ఫిక్స్ అయ్యింది. విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని చిత్ర నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. అయితే ఈ సినిమాలో కథానాయిక విషయంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా అంటూ పలువురి పేర్లు తెర మీదకు వచ్చినా చివరకు కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫైనల్ చేశారు. తాజాగా మంగళవారం శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ శు భాకాంక్షలు తెలుపుతూ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ ఏడాది హిట్3 చిత్రంతో మంచి విజయం రుచి చూసిన శ్రీనిధి దీపావళికి తెలుసు కదా అనే సెన్సిబుల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇది ఇలా ఉండగానే విక్టరీ వెంకటేశ్, త్రివిక్రమ్ వంటి అగ్ర స్థాయి టీమ్‌తో పని చేసే ఛాన్స్ దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇప్పుడు ఈ చిత్రమే కాకుండా తమిళంతో అజిత్‌తో ఒకటి తెలుగులో మరో రెండు సినిమాలు సైతం అమ్మడి చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. ఇప్పటికే వెంకటేశ్ సూపర్ హిట్ చిత్రాలు 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచన చేశారు. దీంతో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా తమన్ కాకుండా యానిమల్ ఫేం హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండడం విశేషం. కాగా ఈ మూవీ 2026 వేసవిలో ప్రేక్షకుల ఎదుటకు వచ్చే అవకాశం ఉంది.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM